

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

రంగారెడ్డి

ఆదివారం | నవంబర్ 12 2023 | www.navatelangana.com



నామినేషన్ ముగియడంతో ప్రచారంపై ఫోకస్

- ఈ17 రోజులే కీలకం
- ప్రధాన పార్టీల మధ్యే పోరు
- ఇప్పటికే ఓ విడత ప్రచారం పూర్తి
- గ్రామాల్లో ప్రచార రథాల మోత

నేడు దీపావళి..



- విరజిమ్మే వెలుగులతో కళకళలాడుతున్న గృహాలు
- ధనలక్ష్మి పూజలు, నోములు, వ్రతాలు
- చీకట్లు తొలగించేలా.. వెలుగులు జిమ్మేలా.. శోభ

దీపావళి వేడుకలకు ప్రజలు సిద్ధం అయ్యారు. దీపాల వెలుగులతో ఇండ్లు కళకళలాడుతున్నాయి. టపాసుల దుకాణాల వద్ద సందడి నెలకొంది. రకరకాల టపాసులు కొనుగోలు చేస్తున్నారు.

ఇక ప్రచార హోరు..



ఎన్నికల్లో కీలక పర్వమైన నామినేషన్ ప్రక్రియ పూర్తి అయింది. ఎన్నికల్లో నిలబడే అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. పోటీలో నిలబడే అభ్యర్థులు దాదాపు ఖరారు కావడంతో అభ్యర్థులు ఇక ప్రచారంపై ఫోకస్ చేశారు. ఇప్పటికే ఓ విడత ప్రచారం చేసినప్పటికీ.. ఇప్పటి నుంచి ప్రచారం మరింత ఊపందుకోనుంది. గ్రామాల్లో ప్రచార రథాల మోత మోగుతోంది. ప్రచారంతోపాటు బలం పెంచుకోవడానికి చేరికలపై సైతం అభ్యర్థులు దృష్టి సారించారు.

2లో...

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

బాణాసంచా

దుకాణంలో అగ్నిప్రమాదం

- పక్కన ఉన్న మూడు షాపులు దగ్ధం
- రాజేంద్రనగర్ పరిధిలోని సన్‌సిటీలో ఘటన
- షాప్‌కు నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తి
- అర్ధరాత్రి కావడంతో తప్పిన ప్రాణనష్టం
- భారీగా నష్టి ఆస్తి నష్టం, కేసు నమోదు



వార్త మెయిన్ పేజీలో...

సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి గెలిపించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ
- కమ్యూనిస్టుల బలహీనత ప్రజాస్వామ్యానికి ప్రమాదం
- కార్మిక వర్గ పోరాటాలకు సీపీఐ(ఎం) మార్గదర్శి
- ఇపట్నంలో సీపీఐ(ఎం) ఎన్నికల ప్రచార రథాల ప్రారంభం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం ఎన్నికల బరిలో నిలిచిన సీపీఐ(ఎం) అభ్యర్థి యాదయ్యకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. కమ్యూనిస్టుల బలహీనత ప్రజాస్వామ్యానికి ప్రమాదన్నారు. కార్మిక వర్గ పోరాటాలకు సీపీఐ(ఎం) మార్గదర్శియని చెప్పారు. ఇ.పట్నంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కేంద్రంలో మతోన్మాద, నియంతృత్వ పాలన కొనసాగుతుందని విమర్శించారు. మతాలు, కులాల మధ్య అల్లర్లు సృష్టించే బీజేపీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. పేదల పక్షాన నిలబడేది ఎర్రజెండా మాత్రమే అన్నారు. రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టులదేనన్నారు. నోటుకు ఓటు అమ్ముకోవద్దని కోరారు. ప్రజలంతా ఒక్కసారి ఆలోచించి ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టు నాయకులను

మిగతా 2లో...



నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

- వికారాబాద్ జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణరెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా రిటర్నింగ్ అధికారులు నామినేషన్ పత్రాలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి అన్నారు. శనివారం నామినేషన్ల స్వీకరణ అనంతరం చేపట్టాల్సిన చర్యల పట్ల సంబంధిత ఎన్నికల అధికారులతో టెలికాన్ఫిరెన్స్ సమావేశం నిర్వహించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నియోజకవర్గాలలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించినట్టు తెలిపారు. రిటర్నింగ్ అధికారులు వచ్చిన నామినేషన్లను క్షుణ్ణంగా ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరిశీలించాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా గుండెకాయ లాంటిదని, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందిం చాలని అన్నారు. ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులను బీఎల్ఓ ల ద్వారా ఇంటింటికీ పంపిణీ చేయాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ సక్రమంగా జరిగేందుకు బీఎల్ఓలతో ముందుగా సమావేశం నిర్వహించుకోవాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా నియోజకవర్గాల వారిగా పోస్టల్ బ్యాలెట్ కొసం ఫారం 12-డి స్వీకరించాలని సూచించారు. సి - విజిల్, ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు

మిగతా 2లో...

నవతెలంగాణ

నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

(మొదటి పేజీ తరువాయి)

అన్ని మున్సిపల్ గ్రామపంచాయతీల పరిధిలో ముద్రించిన హోర్డింగులు, పోస్టర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసం అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పారిశుధ్యంతో పాటు విద్యుత్తు, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయం కల్పించాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఎవరు కూడా సెలవులలో వెళ్లకూడదన్నారు. ఎన్నికల విధుల నిర్వహణ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరం మేరకు సిబ్బందితో సమావేశాలు నిర్వహించుకుంటూ ముందుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణరెడ్డి

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

జిల్లాలో జరిగే సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి తెలిపారు. జిల్లాలోని నియోజకవర్గాల వారిగా తుది ఓటరు జాబితాను కలెక్టర్ శనివారం విడుదల చేశారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 9 లక్షల 60 వేల 376 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో 4,77, 528 మంది పురుషులు, 4, 82, 808 మంది మహి ళలు అలాగే 40 మంది ట్రాన్స్ జెండర్ల ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. పరిగి నియోజకవర్గంలో 2,59,422 మంది ఓటర్లు ఉండగా అందులో 1,31, 163 మంది పురుషులు, 1,28, 250 మంది మహిళలు, 9 మంది ట్రాన్స్ జెండర్ల ఓటర్లు ఉన్నట్టు తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గంలో 22,8253 మంది ఓటర్లు ఉండగా ఇందులో 1,13,919 మంది పురుషులు, 1,14, 321 మంది మహిళలు, 13 మంది ట్రాన్స్ జెండర్ల ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. తాండూర్ నియోజకవర్గంలో 2,36, 076 మంది ఓటర్లలో 1,15,143 మంది పురుషులు, 1,20, 927 మంది మహిళలు, 6 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారన్నారు. అదేవిధంగా కొడంగల్ నియోజకవర్గంలో 2,36,625 ఓటర్లు ఉన్నారని వీరిలో 1,17,303 మంది పురుషులు, 1,19,310 మంది మహిళా ఓటర్లు ఉండగా ఇందులో 12 మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు ప్రాముఖ్యతను తెలుసుకొని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

పైలెట్‌కు సీఐటీయూ, కేవీపీఎస్ మద్దతు

- మీ సమస్యల పరిష్కారానికి నా బాధ్యత
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



నవతెలంగాణ-తాండూరు

రాబోయే ఎన్నికల్లో తాండూర్ నియోజకవర్గంలో సీఐటీయూ, కేవీపీఎస్ నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డికి మద్దతు తెలిపారు. శనివారం తాండూర్ పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో సీఐటీయూ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే గెలుపు కోసం తమ సహకారం అందిస్తామని కార్మికుల ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్మికులకు వేతనం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. పక్క రాష్ట్రం కర్నాటకు వెళ్లి చూస్తే వారి పరిస్థితి ఏంటో తెలుస్తుందన్నారు. అత్యధిక వేతనాలు ఇస్తున్న రాష్ట్రం మనదే అన్నారు. గ్రామ పంచాయితీ కార్మికుల డిమాండ్లును నెరవేర్చే దిశగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కరణం పురుషోత్తంరావు, సిద్రాల శ్రీనివాస్, సీపీఐ(ఎం) నాయకులు శ్రీనివాస్, బుగ్గప్ప, మల్కయ్య, నియోజకవర్గంలోని వివిధ గ్రామ పంచాయతీల కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



ఇక ప్రచార హోరు..

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 12 నియోజకవర్గాలు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో ఎనిమిది, వికారాబాద్‌లో నాలుగు నియోజకవర్గాలు ఉన్నాయి. దాదాపు అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే పోటీ నెలకొంది. పలు నియోజకవ ర్గాలు కీలకంగా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న మహేశ్వరంతోపాటు వికారాబాద్ జిల్లాలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పోటీ చేస్తున్న కొడంగల్ నియోజకవర్గాలు కీలకంగా మారాయి. వీటితోపాటు ఇతర నియోజకవర్గాల్లో సైతం కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పోటీ తీవ్రంగా ఉంది.

ఇక ప్రచారంపై ఫోకస్

నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో అభ్యర్థులు ఇక ప్రచారంపై ఫోకస్ చేయనున్నారు. 13న పరిశీలన, 15వరకు విత్ డ్రాకు అవకాశం ఉంది. అయితే నామినేషన్లు వేసిన వారిలో కొన్ని మార్పులే ఉంటాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులు తప్పక పోటీలో ఉంటారు. దాంతో వీరు ఇప్పుడు ప్రచారంపై దృష్టి సారించారు. ఇప్పటికే ఒక విడత ప్రచారం పూర్తి చేశారు. అయితే మిగిలిన ఈ 17 రోజులు ప్రచారానికి కీలకం కానున్నాయి. దాంతో అభ్యర్థులు రోజు వారిగా షెడ్యూల్ ప్రిపేర్ చేసుకుంటున్నారు. రోడ్ మ్యాస్ సిద్ధం చేసుకుని ఆ షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఆయా గ్రామాలకు వెళ్లినప్పుడు స్థానిక సమస్యల పరిష్కారానికి హామీలు ఇవ్వడం, ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి పనులపై అధికార పార్టీ అభ్యర్థులు ప్రచారం చేస్తున్నారు. గతంలో ఇచ్చిన హామీలు అమలు కానీ చోట, ఇతర సమస్యలను ప్రతిపక్ష అభ్యర్థులు ప్రచారంలో ఉపయోగించుకుంటున్నారు. ఇలా ఉదయం నుంచి రాత్రి వరకు షెడ్యూల్ ప్రకారం ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ప్రచారంతోపాటు చేరికలపై కూడా దృష్టి పెట్టారు. ఇతర పార్టీల నేతలను తమ పార్టీలోకి చేర్చుకుని బలాన్ని పెంచుకుంటున్నారు.

ప్రచార రథాల మోత

ఏ పార్టీ ప్రచారమైన ప్రచార రథాల పాత్ర ఎంతో కీలకం. ఎన్నికలు అంటే ప్రధాన ఆకర్షణగా నిలిచేవి ప్రచార రథాలే. ఆయా పార్టీల అభ్యర్థుల ప్రచార రథాలు గ్రామాల్లో విస్తృతంగా తిరుగుతున్నాయి. కొన్ని అభ్యర్థి వెంటే ఉంటున్నాయి. మరికొన్ని ప్రచార రథాలు అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహిస్తున్నాయి. గ్రామాల్లో ఉదయం, సాయంత్రం తిరుగుతున్నాయి. ఈ ప్రచారంలో కళాకారులు కూడా కీలకంగా మారారు. ప్రచార రథాలపై కళాకారులు తిరుగుతూ తమ అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహిస్తున్నారు. తమ అభ్యర్థి కోసం ఆటపాటలతో ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఎన్నికల్లో ఎంతో కీలకమైన ప్రచార పర్వం.. ముందు ముందు మరింత ఊపందుకోనుంది.

సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి గెలిపించాలి





(మొదటి పేజీ తరువాయి)

గెలిపించాలన్నారు. ప్రజలంతా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి సీపీఐ(ఎం) అభ్యర్థి యాదయ్యను గెలిపించాలని కోరారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు రాములు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం మేడిపండులాగా మారిందన్నారు. కార్మిక కర్షక సమస్యలు కమ్యూనిస్టుల ఆందోళన పోరాటాల ద్వారానే సాధ్యమవుతా యన్నారు. ఆ పోరాటాల అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఎర్రజెండా వారసత్వాన్ని మరోసారి కొనసాగించాలని కోరారు.

రాష్ట్ర నాయకులు పి.జంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలంతా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను నమ్మొద్దన్నారు. నీతి, నిజాయితీగా ఉండే నిక్కార్సన కమ్యూనిస్టులను గెలిపించాలని కోరారు. ఎర్రజెండా పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామేల్, జిల్లా కమిటీ సభ్యులు అలంపల్లి నర్సింహ, జగన్, మండల కార్యదర్శి జంగయ్య, నాయకులు అరుణ్ కుమార్, బుగ్గరాములు, ఏల్లేష, పి.జగన్, శంకర్, వీరేశ్, పీఎన్ఎం రాష్ట్ర నాయకులు ఎంజే వినోద్‌కుమార్, శారద, జిల్లా కార్యదర్శి రాజశేఖర్, కార్యదర్శి గణేష్, మండల కార్యదర్శి ధనిశ్వర్, ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



'ఎమ్మెల్యేగా గాంధీని గెలిపించుకుంటాం'



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీని మరోసారి గెలిపించుకుంటామని కొండాపూర్ డివిజన్ పరిధిలోని మై హోమ్ నవద్వీప అపార్ట్ మెంట్స్ వాసులు స్పష్టం చేశారు. శనివారం అపార్ట్‌మెంట్ వాసులతో జరిగిన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అభ్యర్థి, ఆరెకపూడి గాంధీ, అయన సతీమణి శ్యామల దేవిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మై హోమ్ నవద్వీప అపార్ట్మెంట్స్ వాసులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తమ పూర్తి స్థాయి మద్దతు గాంధీకే ఉంటుందని, వారికి అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇస్తామని తెలిపారు. ఈ సంధర్భంగా గాంధీ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో కమ్యూనిస్టులు ఉండాలి

- సీపీఐ(ఎం) నాయకులు చిన్న కేశవరెడ్డి

నవతెలంగాణ రంగారెడ్డి ప్రతినిధి

ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం అవసరమని దండుమైలారం సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చెన్నకేశవరెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం ఎన్నికల బరిలో నిలిచిన సీపీఐ(ఎం) అభ్యర్థి యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న కమ్యూనిస్టులు దేశానికి అవసరమన్నారు. వారు లేని చట్టసభలను ఊహించుకోలేమన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా కమ్యూనిస్టుల పాబల్యం తగ్గిందని, ఈ తరుణంలోనే పాలక పక్షాలు ధరల నియంత్రణ చేయలేకపోతున్నాయన్నారు. ప్రధాన ప్రతిపక్షాలు సైతం ఒకప్పుడు పాలక పక్షాలుగా ఉన్నవేనని, వారి విధానాలను ఒక్కటేనన్నారు. అందుకని కమ్యూనిస్టులు లేకపోవడం వలన ఈ పాలక పక్షాలను నిలదిసే ప్రతినిధులు కరువయ్యారన్నారు. ఈ తరుణంలో ధరల నియంత్రణ అదుపు లేకుండా పోతుందన్నారు. కార్మిక చట్టాలు కాలరాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల సమస్యలు, రైతాంగ పోరాటానికి కనుమరుగవుతున్నాయన్నారు. భారత రాజ్యాంగ విలువలు సమాధి చేయబడుతున్నాయన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. వాక్ స్వాతంత్రాన్ని సైతం సమాధి చేస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్లను వ్యతిరేస్తున్నారని, ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయడం లేదని మండిపడ్డారు.

బాధితుడికి పరామర్శ



బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ మండలం పుల్మద్ది గ్రామానికి చెందిన లక్ష్మయ్య, బందెల్లి, గొల్ల వెంకటయ్యల పూల వాహనం బోల్తా పడి గాయపడ్డారు. వీరు ఈషా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా బాధితులను మాజీ మంత్రి, కాంగ్రెస్ వికారాబాద్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్ శనివారం పరామర్శించారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

ఇతర పార్టీలకు చెందిన నాయకులతోపాటు పలువురు ఎంపీ రంజిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గౌండ్ల బాలరాజ్ గౌడ్‌తోపాటు బురాన్‌పల్లి, ఎన్నెపల్లి ఆరవ వార్డు ప్రజలు బీఆర్ఎస్‌లో చేరారు. ఎంపీ రంజిత్‌రెడ్డి, టైగర్ కృష్ణ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి చూసి పార్టీలోకి చేరినట్టు వారు



తెలిపారు. గ్రామ సర్పంచ్ గౌండ్ల సాయి, గ్రామ పెద్దలు జి అంజయ్యగౌడ్, జంగయ్య, అంజయ్య, పరమేష్, జి.పరమయ్య, మల్లయ్య, శంకర్, రాములు నాయక్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్ అధికారం లోనికి వస్తే,

అసైన్డ్ భూములు పట్టా భూములుగా మారుస్తాం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
- మాజీ సర్పంచ్ నరసింహా ఆధ్వర్యంలో ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో 500 మంది చేరికలు



నవతెలంగాణ-కందుకూరు

కాంగ్రెస్ అధికారంలోనికి వస్తే, అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చి, పూర్తి హక్కులు కల్పిస్తామని కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వర మండలం తుక్కుగూడకే ఎల్‌ఆర్ క్యాంపు కార్యాలయంలో కందుకూరు మండల్ మీర్‌ఖాన్ పేట గ్రామ మాజీ సర్పంచ్ డేరంగుల నరసింహ ఆధ్వర్యంలో శనివారం ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో సుమారుగా 500 మంది చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. రూ.500 కే సిలిండర్, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, పెండ్లికి వచ్చిన ఆడ బిడ్డకు రూ.లక్షా నగదు, తుల బంగారం, మహిళలకు నెలకు రూ.2500లు ప్రభుత్వం ఇస్తుందన్నారు. అదేవిధంగా డిగ్రీ చదివే విద్యార్థినీయులకు ఉచితంగా ఒక స్కూటర్ అందజేస్తామన్నారు. వ్యవసాయదార రైతులకు పెట్టుబడి పంట సహాయం కింద కౌలు రైతులకు రూ.15 వేలు, పట్టాదారునికి రూ.12వేలు, రైతు కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అంతేకాకుండా విద్యా, వైద్యం నిరుపేదలకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రతి ఒక్క అభ్యర్థి కాంగ్రెస్ చేయ్యి గుర్తుకే ఓటు వేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు సభావాత్ కృష్ణానాయక్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో మీర్‌ఖాన్‌పేట గ్రామ అధ్యక్షులు ఢిల్లీ వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మదన్ పాల్‌రెడ్డి, అందే కార్ జగదీష్, బొమ్మరాజు జంగయ్య, కాకి సత్తయ్య, గండు రవి, పంతం మధుసూదన్, సంఘం విష్ణు, కాకీ నరసింహ, ఉప సర్పంచ్ బి.శకుంతల కిషన్‌రెడ్డి, వార్డు సభ్యులు మంజుల, వంగూరి సాయిలమ్మ, నోముల శంకరయ్య, వరికుప్పల గీత, కడారి మహేష్, డేరంగుల వినయ్ కుమార్, కాకి సంతోష్, కుమార్, అండే కార్ రాజు, డేరంగుల శ్రీనివాస్, విజేందర్, కాకి వెంకటేష్, బైకం రాములు, డేరంగుల విష్ణు, డప్పు రాములు, డప్పు భాస్కర్, నందిగామ నాగేష్, వరికుప్పల కుమార్, డేరంగుల శ్రీకాంత్, కాంగ్రెస్‌లో చేరారు.



ఇతర పార్టీల నుంచి 250 మంది కాంగ్రెస్‌లో చేరికలు

కందుకూరు మండలంలోని నేదునూరు, మాన్యగూడా గ్రామాల నుంచి ఇతర పార్టీల భారీగా చేరారు. ఇంద్రకంటి రాకేష్‌గౌడ్, వార్డు సభ్యులు ఎగిరిశెట్టి నరసింహ తో పాటు వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ మహే శ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి సమ క్షంలో 250 మంది కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో ఇంద్రకంటి కుమార్‌గౌడ్, దేవరకొండ రాములు కూడా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండీ అఫ్జల్ బేగ్, మాజీ సింగల్ విండో చైర్మన్ సరికొండ మల్లేష్, నాయకులు బోర్ర సురేష్ పాల్గొన్నారు.



చేవెళ్లలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీంభరత్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

వచ్చే ఎన్నికలలో చేవెళ్లలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామిన భీంభరత్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శని వారం శంకర్‌పల్లి మండలంలోని బుల్కాపూర్, మహాలింగాపురం, బయన్న గూడ, సింగాపురం 13,14,15వ వార్డులల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న మీ అమూల్యమైన ఓటు చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ కార్యదర్శి ఉదయ మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు జనార్ధన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్ రాములు, మాలింగాపురం మాజీ సర్పంచ్ సురేష్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శంకర్, నర్సింలు, శశికాంత్, శ్రీకాంత్ గోపాల్, కుమార్, దామోదర్ రెడ్డి, సురేష్, సత్య నారాయణ, పాండురంగారెడ్డి, సుధీర్, శ్రీని వాస్ ముదిరాజ్, మోహన్ రెడ్డి, ప్రతాపరెడ్డి, సిహెచ్ కృష్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను తరిమి కొట్టి కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వండి : కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీం భరత్





నవతెలంగాణ-చేవెళ్ల

ఎన్నికల వేళ అధికార బీఆర్ఎస్‌కు భారీ షాక్ తగులుతోంది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆలూరు అనుబంధ గ్రామమైన వెంకన్నగూడ గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకులు కొండన్నల రాంరెడ్డి బీఆర్ఎస్‌లో చేరి ఆ పార్టీ నచ్చక వెంటనే నగరంలో టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి భీం భరత్ మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్‌లను తరిమికొట్టి, కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వండని పిలుపునిచ్చారు.కొండన్నోల్ల రాంరెడ్డి మాట్లాడుతూ...బీజేపీ అసలు అధికారంలోకి రాదన్నారు. బీఆర్ఎస్‌లో చేరడం జరిగిందని.. ఎందుకంటే ఆలూర్‌ను మండలం చేసి.. వెంకన్న గూడ గ్రామాన్ని పంచాయతీ ఏర్పాటు చేస్తామన్నారని తెలిపారు. గ్రామాభివృద్ధికి పార్టీ మరుతున్నట్టు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే యాదయ్య ఇవ్వాళ ఈ గ్రామంలో కార్యక్రమం ఉంటే ఎందుకు రద్దు చేసుకున్నారో సమాధానం చెప్పాలన్నారు. అంతేకాకుండా గ్రామంలో ఏమి అభి వృద్ధి చేశారో చెప్పాలనీ, అప్పటి వరకు తమ గ్రామానికి రావ్వొ ద్దన్నారు. ఆలూరు ఎంపీటీసీ సభ్యుడు నరేందర్‌చారి మాటా డుతూ బీఆర్ఎస్‌లో అహంకారం ఎక్కువైందన్నారు. కాంగ్రెస్ చేవెళ్ల నియోకవర్గ సీనియర్ నాయకులు సున్నపు వసంతం మాట్లా డుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు నిరంతరం నిత్య వసర ధరలు పెంచడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. ఎన్నో కలలు కన్నా తెలంగాణలో నిరుద్యోగ సమస్య కొట్టుమిట్టాడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు పంపిణీ చేసినట్టు గుర్తు చేశారు. కానీ ఎమ్మెల్యేగా కాలె యాదయ్య గెలుపొందనప్పటి నుంచి ఏమీ అభివృద్ధి చేశారో తెలియజేయాలని హెచ్చరించారు. హామీలు అమలు చేయని బీఆర్ఎస్‌ను ప్రజలందరూ ఓడించాన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు వంద రోజుల్లోనే అమలు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ చేయ్యి గుర్తుకు ఓటేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండలాధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు దవల్ గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, నర్సింలు, మాజీ ఎంపీటీసీ నరసింహరెడ్డి, పెంటయ్యగౌడ్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుపల్లి పెంటారెడ్డి, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుపల్లి పెంటారెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మహిళా మండల ప్రధాన కార్యదర్శి సరిత, యువ జన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా మల్‌రెడ్డిని రంగారెడ్డి గెలిపించాలి

కాంగ్రెస్ నాయకులు మాదగొని జంగయ్యగౌడ్



నవతెలంగాణ-మంచాల

ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటేసి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయ కులు మాదగొని జంగయ్య గౌడ్, మార సురేష్‌లు తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైయ్యారని దుయ్యబట్టారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి 15 ఏండ్లుగా నియోజకవర్గ అభివృద్ధికి ఆటంకంగా మారడని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ప్రజలు కాంగ్రెస్ అధికారం రావాలని చూస్తున్నారని అన్నారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, ఇబ్రహీం పట్నంలో కాంగ్రెస్ గెలువడం ఖాయమన్నారు. కావున ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో వస్పురి కుమార్, రావుల రాఘవ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలి

- బీఆర్ఎస్ నాయకులు ఇంటింటీ ప్రచారం

నవతెలంగాణ-ఆదిభట్ల



ఎమ్మెల్యేగా మంచి రెడ్డి కిషన్‌రెడ్డిని అధిక మెజార్టీతోనే గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను కోరారు. శనివారం ఆదిభట్ల మున్సిపాలిటీలోని బొంగలూరు, కొంగరకలాన్, పటేల్‌గూడ గ్రామాల్లో ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్డ ఎస్ రాష్ట్ర నాయకులు ప్రశాంత్‌రెడ్డి, ఆయన సతీమణీ మౌనిక ఇంటింటికీ తిరుగుతూ మహిళలకు బొట్టుపెట్టి, కారు గుర్తుకు ఓటు వేయాలని ఓట ర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఆదిభట్ల మున్సి పాలిటీ అధ్యక్షులు కొప్పు జంగయ్య, ప్రధాన కార్యదర్శి పొట్టి శ్రీకాంత్, యూత్ ప్రెసిడెంట్ పైళ్ళ తిరుమల్ రెడ్డి, కౌన్సిలర్ నారని మౌనిక సుధాకర్‌గౌడ్, పాశం రవీందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు మంచాలలో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రచారం

- పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలి
- బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేష్



నవతెలంగాణ-మంచాల

నేడు మండల పరిధిలోని నోముల, లింగంపల్లి, తాళ్ళపల్లిగూడ, తిప్పాయిగూడ, చిత్తాపూర్, మంచాల గ్రామాల్లో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఎన్నిక ప్రచారం కార్యాక్రమానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేశ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేడు ఎన్నికల ప్రచారంలో భాగంగా నోములలో ఉదయం 7.30లకు, లింగంపల్లిలో 9 గంటలకు, తాళ్లపల్లిగూడలో 10.30లకు, తిప్పాయిగూడలో సాయంత్రి 4.30లకు, చిత్తాపూర్‌లో సాయంత్రం 6.00 గంటలకు, మంచాలలో రాత్రి 7.30 లకు ఉంటుందనీ ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం)ను గెలిపించాలి

- బూర్జువా పార్టీలను ఓడించాలి
- పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహా
- పార్టీలోకి కొత్తపల్లి బీఆర్ఎస్ వార్డు సభ్యుడు

నవతెలంగాణ-యాచారం

నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య ను ప్రజలంతా ఓట్లేసి గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ కోరారు. శనివారం యాచారం మండల పరిధిలోని కొత్తపల్లి బీఆర్ఎస్ వార్డు సభ్యు డు కంబాలపల్లి కృష్ణతోపాటు పలువురు సీపీఐ(ఎం)లో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికలలో డబ్బు, మద్యం సీసాలతో ఓటర్లను ప్రలో భాలకు గురి చేస్తున్నారని తెలిపారు. ఓడిన గెలిచిన ఎర్రజెండా నిరం తరం పేదల పక్షాన్నే పని చేస్తుందని చెప్పారు. ఇవాళ పేదల భూములు గుంజు కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి ఎన్నికల్లో నిలబడుతున్నారని గుర్తు చేశారు. అలాంటి బూర్జువా పార్టీల అభ్యర్థులను ఓటర్లంతా తిరస్కరిం చాలని కోరారు. రాబోయే కాలం లో ఎర్ర జెండాదే హావా నడుస్తుందని వివరించారు. ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ పగడాల యాదయ్యను అధిక ఓట్లు వేసి గెలిపించాలని సూచించారు. పార్టీ అభ్యర్థి గెలుపు కో సం పార్టీ శ్రేణులంతా పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పం చ్ కావలి జగన్, కొత్తపల్లి పార్టీ బాధ్యులు విప్లవకుమార్, శివ, తదితరులు పాల్గొన్నారు.



'నేడు కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని జయపద్రం చేయండి'



నవతెలంగాణ-యాచారం

నేడు యాచారం మండలంలో నిర్వహించే కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్ కోరారు. శనివారం ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని మొదటగా తక్కళ్లపల్లితండా నుంచి రంగారెడ్డి ప్రచారం ప్రారంభమవుతుందన్నారు. మండలంలోని తక్కళ్లపల్లి, కొత్తపల్లి, మాల్, నల్లవెల్లి, మంతన్ గౌరెల్లి, కేసీ తండా, మొండిగౌరెల్లి లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ ప్రచార కార్యాక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయ కులు రంగారెడ్డి గెలుపు కోసం సైనికుడిలా పనిచేయాలని కోరారు. ను గద్దె దించడానికి కాంగ్రెస్ శ్రేణులంతా కంకణబద్ధులై కదలాలని ఆమె పిలుపునిచ్చారు.

ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలి

- చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య





నవతెలంగాణ-చేవెళ్ల

ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. శనివారం చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు, బస్తేపూర్, మీర్జగూడ తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ వస్తే మోసాలు ఉంటాయని, కరెంటు ఉండదన్నారు. కాంగ్రెస్ నేతలు 70 ఏండ్లుగా మాయ మాటలు చెబుతూ అధికారంలో కొనసాగారు తప్పా, ప్రజలకు ఎలాంటి మేలు చేకూర్చలేదన్నారు. ఎన్నికల ముందు మాత్రమే ప్రజల ముందుకు వచ్చి అడ్డగోలు హామీలిస్తూ మోసగించడమే వారి లక్ష్యమన్నారు. గత పాలకులు షూరిటీ ఉన్న వారికే ప్రభుత్వ రుణాలు అందించే వారనీ...ఏ కొందరికో ప్రభుత్వ పథకాలు దక్కేవని గుర్తు చేశారు. అలాంటిది తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి షరతులు లేకుండానే అర్హులకు రుణాలు అందించడమే కాకుండా.. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకున్నట్టు వివరించారు. ఎవరు ఏ రంగంలో స్థిరపడాలనుకుంటే వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ అలాంటి అవకాశం కల్పించారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలంతా కేసీఆర్‌కు బాసటగా నిలిచారని తెలిపారు. ప్రభుత్వం మంచి పథకాలు అమలు చేస్తుంటే ప్రోత్సహించాల్సింది పోయి.. స్వలాభం కోసం లేని పోని..పసలేని విమర్శలు చేయడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. మరోవైపు ఇండ్లు లేని వారి కోసం గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు కట్టిస్తామన్నారు. ప్రజలను తప్పు దోవ పట్టించడం ఎవరి వల్లా కాదన్నారు. రైతులకు అవసరమైన విద్యుత్, నీళు అందించిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, వైస్.ఎంపీపీ కర్నె శివప్రసాద్, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు శేఖర్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట రంగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు విజయలక్ష్మీ నర్సింలు, నర్సింలు, భీమయ్య, మల్లారెడ్డి, నడిమొళ్ల లావణ్యశంకర్, మోహన్ రెడ్డి, వెంకటేశం గుప్తా, ఎంపీటీసీలు రవీందర్, యాదమ్మ, సత్యనారాయణ చారి, మాజీ ఎంపీపీ బాల్ రాజు, మండల ప్రధాన కార్యదర్శి మల్లని నరేందర్ గౌడ్, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ బ్యాగరి నర్సింలు, కౌకుంట్ల గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగార్జునరెడ్డి, ఆలూరు ఉపసర్పంచ్ కసిరే వెంకటేష్, అల్లవాడ గ్రామ వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, వెంకటేష్, మాజీ డైరక్టర్ ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర భవిష్యత్





- చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి పి. కార్తీక్ రెడ్డి

నవతెలంగాణ-శంకర్‌పల్లి

బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర భవిష్యత్ ఉంటుందని చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌చార్జి పి. కార్తీక్ రెడ్డి అన్నారు. శనివారం శంకర్‌పల్లి మనీ గార్డెన్‌లో శంకర్‌పల్లి మండల మున్సి పాలిటీ యువ సమ్మేళనం కార్యాక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పి.కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో దేశంలోనే నెంబర్‌వన్‌గా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఎన్నికల్లో వాగ్దానం చేయకున్న రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదిముబారక్ లాంటి ఎన్నో పథకాల అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతోందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఉన్న చేవెళ్లలో మతతత్వ పార్టీలకు, నేరాలు చేసిన వారికి టికెట్లు ఇచ్చిన పార్టీలకూ స్థానం లేదన్నారు. కేసీఆర్ పాలనలో కర్ఫ్యూలు లేని హైదరాబాద్‌గా మారిందన్నారు. కాలె యాదయ్య మాట్లాడుతూ అభివృద్ధి-సంక్షేమాల బీఆర్ ఎస్‌ను ప్రజలందరూ ఆదరిం చాలని కోరారు. పూటకో పార్టీ మారే వాళ్ళను ప్రజలతో సంబంధం లేని వాళ్లకు ఓటుతో బుద్ధి చెప్పాలని అన్నారు. శంకర్‌పల్లి ప్రాంతం తెలంగాణ రాకముందు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లుందో ఒక్క సారి అందరూ గుర్తు చేసు కోవాలన్నారు. 111 జీవో తొలగింపుతో మన ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందు తోందన్నారు. అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్న బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి, తనను అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకట రామిరెడ్డి, సొసైటీ బద్దం శశిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, మిర్జా గూడ, గోపులారం, మహారాజ్‌పేట్ గ్రామాల సర్పంచులు రవీందర్‌గౌడ్, శ్రీనివాస్ దోసాడ నరసింహారెడ్డి, కౌన్సిలర్లు శ్వేత పాండురంగారెడ్డి, రాధా బాలకృష్ణ, సంధ్యారాణి అశోక్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, సీహెచ్, అశోక్, చంద్రమౌళి, పొద్దుటూరు వెంకటరెడ్డి, ఇంద్రారెడ్డినగర్ వై.ప్రవీణ్ కుమార్, గోపాల్‌నాయక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం అక్రమ రవాణాపై కేసులు నమోదు

- ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవీంద్రరావు

నవతెలంగాణ-మహేశ్వరం

మద్యం అక్రమ రవాణాపై పలు కేసులను నమోదు చేసినట్టు ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవీందర్రావు అన్నారు. ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహేశ్వరం ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటి నుంచి నేటి వరకు మొత్తం 72 కేసులను నమోదు కాగా, 20 మందిని అరెస్టు చేసినట్టు వివరించారు. సుమారు రూ.2 కోట్ల 58 లక్షల 3 వేల 28 లు విలువ ఉన్న మద్యం, నాటుసారా, బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతంలో ఎక్కడైనా మద్యం నిల్వలు ఉంటే టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 18004252523 కు పోన్ చేసి తెలిపాలని సూచించారు. పోలీసు స్టేషన్‌కు తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని వెల్లడించారు. ఎజుక్మక్మ్ యాప్ ద్వారా అక్రమ నిల్వలు ఉంటే వెంటనే తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ హనుమంతరావు, సీఐ వీణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
ఆదివారం | నవంబర్ 12 2023 | www.navatelangana.com

'తరిగోపులలో ఇంటింటి ప్రచారం'



నవతెలంగాణ-ధారూరు

మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో బీఆర్‌ఎస్ తరపున సర్పంచ్ విశాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ..అభివృద్ధిలో సహాయ శక్తులు పని చేసిన కరోనా లాంటి మహమ్మారి మారి వల్ల అనుకున్న స్థాయిలో అభివృద్ధి చేయలేకపోయామని అన్నారు. మరో సారి ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షులు బి వెంకటయ్య పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, యాదయ్య, రంగారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి 'పట్నం' అనుచరులు

- పార్టీలు మారుతున్న ప్రజాప్రతినిధులు, నాయకులు
- వలసలను ఆపని మంత్రి మహేందర్ రెడ్డి
- పార్టీల మార్పు ఎన్నికల తాయిలాల కోసమేనా
- పార్టీల మార్పు నాయకుల అవసరం కోసమేనంటున్న పలువురు



నవతెలంగాణ-తాండూరు

అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాండూరు నియోజకవర్గంలో మంత్రి మహేందర్ రెడ్డి అనుచరులు ఒక్కొక్కరుగా బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. నియోజకవర్గంలో మంత్రి అనుచరులు కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఎన్నికల సమయంలో పార్టీలు మార్పులు వ్యక్తి అభివృద్ధి కోసమా గ్రామ ప్రాంత వార్డుల అభివృద్ధి కోసమా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. తాండూరు నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు పార్టీలు మారడం సర్వసాధారణమైంది. ఎన్నికల సమయంలో ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ఎన్నికల తాయిలాల కోసమే పార్టీలు మారుతున్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో పార్టీల మార్పు వ్యక్తుల లాభం కోసం తప్ప ప్రాంత అభివృద్ధి మాత్రం ఏమాత్రమూ ఉండదని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. తాండూరు నియోజకవర్గంలో మహేందర్ రెడ్డి అనుచర గణం మెజార్టీగా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఒక్కొక్కరుగా మహేందర్ రెడ్డి అనుచరులు బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. ఇదివరకే మహేందర్‌రెడ్డి అనుచరుడిగా కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డికి పేరు ఉంది. తాండూర్ నియోజక వర్గంలో అనూహ్య పరిణామాలతో మనోహర్ రెడ్డికి కాంగ్రెస్ అభ్యర్థిగా కన్ఫర్మ్ కావడంతో మంత్రి మహేందర్ రెడ్డి అనుచరులందరూ బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. తాండూరు మున్సిపల్‌లో కౌన్సిలర్లు నీరజ బాల్ రెడ్డి, రత్నమాల నర్సింలు, ప్రవీణ్ గౌడ్, బోయ రవిరాజు, అబ్దుల్‌రజాక్, నాయకులు అబ్దుల్ రావుఫ్, బంటుమల్లప్ప, తాండూరు మండలంలో ఎంపీపీ అనిత రవిగౌడ్, వడ్డే శ్రీనివాస్, రాందాస్, పెద్దముల్ మండలంలో గోపాల్ రెడ్డి, నారాయణ రెడ్డి, బషీరాబాద్ మండలంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, యాలాల మండలంలో పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డిలు వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్ గూటికి చేరారు. అధి కార పార్టీపై ఏనాడూ అసమ్మతి తెలపని నాయకులు నేరుగా పార్టీలు మారడం పట్ల పలు అనుమానాలకు దారి తీస్తున్నాయి. ఎన్నికల సమయంలో నాయ కులను ఇబ్బందుల గురి చేసేందుకే కొందరు నాయకులు ప్రజాప్రతి నిధులు ఎన్నికల తాయిలాల కోసమే తప్ప పార్టీల మార్పు ప్రాంత అభివృద్ధి కానీ ఇతరుల అభివృద్ధి కానీ సంఘాల అభివృద్ధి కానీ జరగదని పలువురు అభిప్రాయాలు చేస్తున్నారు. అధికారం పార్టీలో ఉండి అన్ని రకాల లబ్ది పొంది ఎన్నికల సమయంలో వ్యక్తి గత లాభాల కోసమే పార్టీలు మారుతున్నట్లు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పార్టీలు మారుతున్న ప్రజాప్రతినిధులు తమ ప్రాంతాలకు ఏమి అభివృద్ధి జరుగుతుందో చెప్పాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ప్యాకేజీల పర్వం కోసం నాయకులు ప్రజాప్రతినిధులు ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలు దగ్గర వస్తున్న కొద్ది నాయకుల కప్పదాట్లు అధికమవుతున్నాయి. ఎన్నికలు వచ్చేవరకు ఎంత మంది ఏ పార్టీలో వెళతారో ఏ పార్టీలో ఉంటారో వేచి చూడాలి.

కేసీఆర్ పథకాలే పార్టీ గెలుపునకు నాంది



- మండలాధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దేముల్

సీఎం కేసీఆర్ ప్రవేశపె ట్టిన పథకాల ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి గెలుపునకు నాంది పలు కుతాయని పెద్దేముల్ బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో గ్రామ కమిటీ అధ్యక్షులు డివై. ప్రసాద్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని గెలిపించాలని బీఆర్‌ఎస్ పథకాల పై గడపగడపకూ ఎన్నికల ప్రచారాన్ని మండలాధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై.నర్సింలు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సిహెచ్ రంగయ్య, మాజీ సర్పంచ్ కిషన్‌రావు, వార్డు సభ్యులు సత్తార్ ఖాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు కోట్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ శుబ్లీ, శ్రీనివాస్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మామిళ్ల వెంకటయ్య, మాజీ వార్డ్‌సభ్యులు నాయిమ్, విఠల్, రాములు, నాయకులు ఉపేందర్, మేరజ్, యువ నేతలు సిహెచ్ శ్రీనివాస్, సిహెచ్ వెంకట్, వెంకటయ్య, వెంకట్, శీను, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

పాలకవర్గాలను ప్రశ్నించండి నిలదీయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.వెంకట్‌రాములు



నవతెలంగాణ-వికారాబాద్ రూరల్

పాలకవర్గాలను ప్రశ్నించండి నిలదీయండి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. వెంకట్ రాములు అన్నారు. వికారాబాద్ సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో శనివారం సీపీఐ(ఎం) జిల్లా సమావేశం ఆయన మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లాలో ఈ పాలకవర్గాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని దళిత, గిరిజన, బీసీలు సాగులో ఉన్న భూములు పట్టాలు ఇవ్వాలని భూమి లేని పేదలకు భూములు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, కార్మికులకు కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని గతంలో ఇచ్చిన హామీలు ఈ పాలకవర్గాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేటికి జిల్లాలో సాగు భూములకు సాగునీరు అందించాలని ఖాళీగా ఉన్న అసైన్డ్ భూములు పట్టలివ్వాలని పాలకవర్గాలు ఎన్నికల సందర్భంగా ఇస్తున్న హామీలు అమలు చేయాలని కార్మికులు ప్రజలు నిలదీసి అడగాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మహిపాల్, బుస్స చంద్రయ్య, రామకృష్ణ సత్యనారాయణ వెంకట్ రాములు పాల్గొన్నారు.

తాండూరు అభివృద్ధి రోహిత్ రెడ్డితోనే..



- మైనార్టీ మండల సంఘం అధ్యక్షులు హసన్ పటేల్

నవతెలంగాణ-తాండూరురూరల్

తాండూరు అభివృద్ధి రోహిత్ రెడ్డితోనే సాధ్యమవుతుందని మైనార్టీ మండలాధ్యక్షులు హసన్ పటేల్ కో ఆప్షన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శంషాద్దీన్ అన్నారు. శనివారం తాండూరు మండలం చెంగోల్ మైనార్టీలు ఓగిపూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. బీఅర్ఎస్ మెనిఫెస్టోను. ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ మోసాలను బయటపెట్టాలన్నారు. కార్యక్రమంలో. పార్టీ కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు





- ఎమ్మెల్యే మహేష్ రెడ్డి
- కుల్కచర్ల, చౌడాపూర్ మండలాలలో జోరుగా ప్రచారం

నవతెలంగాణ-కుల్కచర్ల

ప్రతి పక్షాల కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మొద్దని, రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను దష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావాలని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. శనివారం కుల్కచర్ల మండలం రాంరెడ్డి పల్లి, అల్లాపూర్, చాకలిపల్లి, ముజాహిద్ పూర్ పటేల్ చెర్వు తండా,దాస్య నాయక్ తండా, చౌడాపూర్ మండలం లింగంపల్లి, అడవివెంకటాపూర్, వాల్యా నాయక్ తండా, గుబ్బడి తండా, ఈర్ల వాగు తండా, విఠలాపూర్ చౌడాపూర్ మందిపాల్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. గ్రామ గ్రామాన ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ... ప్రతిపక్షాల నాయకులు మాయమాటలు చెబుతున్నారని సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వానికి మరో మరో అవకాశం కల్పించాలన్నారు. ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బృంగి హరి కృష్ణ, జడ్పీటీసీ రాందాస్ నాయక్, కుల్కచర్ల చౌడాపూర్ మండలాధ్యక్షులు సేరి రాంరెడ్డి సుధాకర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, యువ నాయకులు మఠం రాజశేఖర్, వెంకట్, అశోక్, సర్పంచులు, ఎంపీటీసీలు ఉప సర్పంచ్‌లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **నవతెలంగాణ-మర్పల్లి**

ఎస్‌టీయూ టీఎస్ జిల్లా నూతన అధ్యక్షులుగా వేణుగోపాల్ ఏకగ్రీవ ఎన్నిక



నవతెలంగాణ-కొడంగల్

ఎస్‌టీయూ టీఎస్ జిల్లా నూతన కార్యవర్గాన్ని కొడంగల్‌లోని శ్రీవిద్య టెక్నో పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులుగా వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ. షఫీ, ఆర్థిక కార్యదర్శిగా యం.రాజేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా బసిరెడ్డి, ఏ.పవన్ కుమార్, ఎన్.శ్రీనివాసరావులను ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు ఎన్నికల అధికారి గోవర్ధన్‌రెడ్డి, ఎన్నికల పరిశీలకుడు పరమేశ్‌లు ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన వేణుగోపాల్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఎస్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎముకున్న కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఎస్‌టీయూ టీఎస్ ఎదుగుదలకు కృషి చేస్తానన్నారు.

మహిళల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ కృషి



- పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమా రెడ్డి

నవతెలంగాణ-దోమ

మహిళల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళల అభివృద్ధికి అహర్నిశలు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గంజిపల్లి, బడేంపల్లి, తండాల్లో దోమ ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ తిరిగారు. ఆమె మాట్లాడుతూ..బీఆర్ఎస్ అభ్యర్థి మహేష్ రెడ్డికి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మేనిఫెస్టోను వివరిస్తూ ప్రజలను ఓటు అడిగారు. పరిగి గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, గ్రామాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

'రేవంత్ రెడ్డి గెలుపునకు కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలి'



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని కాంగ్రెస్ కోడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జీ తిరుపతిరెడ్డి, సీపీఐ సీనియర్ నాయకులు ఇందులో బషీర్ పిలుపునిచ్చారు. శనివారం కొడంగల్‌లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నివాసంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్, సీపీఐ పొత్తు ఉండటంతో కొడంగల్‌లో కాంగ్రెస్ వాటిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు నందారం ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ. యూసుఫ్, జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, సీపీఐ నాయకులు శ్రీనివాస్, ఎండి. మహిమూద్, మూతుల రాజు, శ్యామ్ సుందర్ తదితరులున్నారు.

ఓటర్ నాడీ ఎటువైపో..?

- అన్ని పార్టీల సభలకు హాజరు
- ఎవరికి ఓటు వేస్తారో అంతుచిక్కని వైనం
- పోటాపోటీగా పార్టీల ప్రచారం



నవతెలంగాణ-తాండూర్ రూరల్

రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. నామినేషన్ల ప్రక్రియ కూడా ముగిసింది. అభ్యర్థులు సైతం ఖరారు అయ్యారు. ఇక పార్టీలు ప్రచారంపై దృష్టి పెట్టాయి. గ్రామాల్లో జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే ఒక విడత ప్రచారం ముగించారు. అయితే గ్రామాల్లో నిర్వహించే ప్రచారం, నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా నిర్వహించిన ర్యాలీల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. అన్ని పార్టీల సభలు, ర్యాలీలకు హాజరయ్యారు. కానీ వీరంతా ఎవరికీ ఓటు వేస్తారో అంతుచిక్కడం లేదు. ఓటరు నాడీ పట్టడం కష్టసాధ్యమౌతోంది.

తాండూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీలు సైతం పోటీలో ఉన్నాయి. తాండూరు మండలం అంతారం గ్రామానికి చెందిన ఓ నిరుద్యోగి మంబాపురం విజయ్ కూడా నామినేషన్ దాఖలు చేశారు. వీరంతా తాండూర్ మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తమకే ఓటు వేయాలని కోరుతున్నారు. గ్రామాల్లోకి వస్తున్న అభ్యర్థులకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. అభ్యర్థులు ఒకరిపై ఒకరు ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నారు. గెలుపు కోసం కష్టపడుతున్నారు.

తాండూరు మండలంలో 43వేల 993 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 22,338 మంది స్రీలు ఉన్నారు. పురుషులు 21 వేల 654 మంది ఉన్నారు. మొత్తం మండలం వ్యాప్తంగా యువ ఓటర్లు కూడా ఎక్కువగానే ఉన్నారు. ఈ ఎన్నికల్లో వీరి ప్రభావం ఉండనుంది. గతసారి జరిగిన ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు 43 శాతం, అప్పటి టీఆర్ఎస్‌కు 42శాతం ఓట్లు పోల్ అయ్యాయి. ఈ సారి కూడా రెండు ప్రధాన పార్టీల మధ్యే తీవ్ర పోటీ ఉండనుంది.

అంతుచిక్కని ఓటరు నాడీ

తాండూర్ నియోజకవర్గంలో తాండూర్ మండల ఓటర్లు కీలకం కానున్నారు. అభ్యర్థుల గెలుపోటములను ఈ మండల ఓటర్లు ప్రభావితం చేయనున్నారు. ఈ మండలంలో స్త్రీ, పురుష ఓటర్లు దాదాపు సమానంగా ఉన్నారు. స్త్రీ ఓటర్లే కొంచెం ఎక్కువగా ఉన్నారు. వీరి ఓట్లు కూడా కీలకం కానున్నాయి. మహిళలు ఏ పార్టీ వైపు మొగ్గు చూపితే ఆ పార్టీకి అవకాశాలు ఉండనున్నాయి. అయితే సాధారణ ఓటర్లు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారు.. ఎవరికీ ఓటు వేస్తారు అనే విషయాలను అంతుచిక్కని ప్రశ్నగా ఉన్నాయి. ఈ ప్రశ్నలంటికీ జవాబు దొరకలంటే డిసెంబర్ మూడో తేదీ వరకు వేచి చూడాల్సిందే.

దీర్ఘ కాలిక ఆర్థిక బకాయిలు విడుదల చేయాలి



- ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు జి. సదానందం గౌడ్

నవతెలంగాణ-కొడంగల్

దీర్ఘ కాలిక ఆర్థిక బకాయిలు తక్షణమే విడుదల చేయాలని ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు జి. సదానందం గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఎస్టీయు వికారాబాద్ జిల్లా శాఖ వార్షిక కౌన్సిల్ సమావేశం శ్రీవిద్య టెక్నో స్కూల్ కొడంగల్‌లో జిల్లా అధ్యక్షుడు ఎ.పవన్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి యన్.శ్రీనివాస్ రావ్ సంఘం కార్యకలాపాల నివేదికను ప్రవేశ పెట్టారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు జి. సదానందం గౌడ్ మాట్లాడుతూ..డీఏ, పీఆర్సీ, సరెండర్ లీవు ఎన్ క్యాష్ మెంట్, వైద్య బిల్లులు, జీపీఎఫ్, టీఎస్ జీఎల్ఐ, రుణాలు క్లెయిమ్స్ ఇలా వివిధ రకాలుగా బిల్లులు చాలాకాలంగా పెండింగ్‌లో ఉంటున్నాయని ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు చెల్లింపులు జరపాలన్నారు. భాషా పండితుల అప్‌గ్రేడేషన్‌కు సంబంధించి సూపర్ న్యూమరీ పోస్టులు సృష్టించి న్యాయం చేయాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ ట్రస్ట్(ఈహెచ్‌సిటి) కొత్త ఆరోగ్య పథకం సీఎం బ్రేక్ ఫాస్ట్ అమలుకు విధి విధానాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరిస్తామని, ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనర్లందరికీ 1వ తేదీన జీతాలు చెల్లిస్తామని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రణాళికలో చేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వేణుగోపాల్, గోవర్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పరమేష్, విష్ణు కుమార్, జిల్లా పూర్వ బాధ్యులు బసిరెడ్డి, ఎండి షఫీ, పి.శ్రీనివాసరావు, చక్రపాణి, జిల్లా ఆర్థిక కార్యదర్శి దయాకర్, మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులున్నారు.

నర్సాపూర్‌లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం





నవతెలంగాణ-ధారూర్

మండల పరిధిలోని నర్సాపురంలో కాంగ్రెస్ నాయకులు వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు హనుమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటికి వెళ్లి కాంగ్రెస్ 6 గ్యారెంటీలను క్లుప్తంగా వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని జిల్లాకు చెందిన ప్రాంత ముద్దుబిడ్డ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆశా భావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాములు యూనూస్, ఎంపీటీసీ రవి, ప్రకాష్ కాశిరామ్, రాజు, మండలం ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బసప్ప, గ్రామ యువకులు, ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నర్సాపూర్ గ్రామంలో విస్తృతంగా పర్యటించి 6 గ్యారెంటీల కార్డుతో గడపగడపకు వెళ్ళి చేతి గుర్తుకు ఓటు వేసి ప్రసాదన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

'రేవంత్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలి'



నవతెలంగాణ-కొడంగల్

ప్రతి కార్యకర్తా రేవంత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని రేవంత్ రెడ్డి సోదరుడు కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డిలు అన్నారు. కొడంగల్‌లోని టీపీసీసీ అధ్య క్షులు రేవంత్ రెడ్డి నివాసంలో మున్సిపల్ ముఖ్యకార్యకర్తల సమావేశం యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఇంటికి తిరిగి 6 గ్యారెంటీ పథకాలను వివరించా లన్నారు. కొడంగల్‌లో 80 శాతం ఓట్లు సాధించేందుకు కృషి చేయాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు నందారం ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండి. యూసుఫ్, పట్టణ అధ్యక్షులు నయుం, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మునీర్, కౌన్సిలర్ శంకర్ నాయక్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము, పట్టణ కార్యదర్శి రాము, మైనార్టీ నాయకులు ఆసిఫ్ ఖాన్, మురారి వశిష్ట తదితరులున్నారు.

రేపు మంత్రి కేటీఆర్ రాక



- మంత్రి రోడ్‌షోను విజయవంతం చేయాలి
- ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి

నవతెలంగాణ-దోమ

పరిగి నియోజ కవర్గంలో కుల్కచర్ల మండల కేంద్రంలోని మంత్రి కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలని పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి పరిగి నియోజకవర్గ పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కుల్కచర్ల మండల కేంద్రంలో సోమవారం కేటీఆర్ రోడ్ షో మధ్యాహ్నం 2 గంటలకు ఉంటుందని తెలిపారు. పరిగి నియోజ కవర్గంలోని బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని మంత్రి రోడ్డు షో విజయవంతం చేయాలని మహేష్ రెడ్డి కోరారు.

బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు





- రోహిత్ రెడ్డి వెంటే ఉంటాం
- అభివృద్ధి చేసిన ఎమ్మెల్యేకే మద్దతు
- మైనారిటీలకు ప్రాధాన్యత ఇస్తున్న బీఆర్ఎస్‌కే మద్దతు
- సమస్యలన్నింటినీ పరిష్కరించే బాధ్యత నాది
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలు అన్నిటిని పరిష్కరించే బాధ్యత తనదని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శనివారం తాండూరు పట్టణ కేంద్రంలోని ఆయన నివాసంలో వివిధ గ్రామాల మహిళలు యువకులు, కాంగ్రెస్ నాయకులు పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. భారీ సంఖ్యలో యువకులు వచ్చి ఎమ్మెల్యే కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది అన్నారు. నేను చాస్తే నా బొంద తాండూరులో పెడ్తరు అన్నారు. మన బాధలు మనకు తెలుస్తాయి, బయటోనికి ఏం తెలుసు అన్నారు. బయటోన్ని నమ్మితే ఆగం అవ్వుడు ఖాయం అన్నారు. నాపై ఎన్ని కుట్రలు పన్నినా ప్రజల ఆశీర్వాదం నాకు ఉందన్నారు. కర్ణాటక ప్రజలు మాదిరిగా మనం మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీలను చూసి మోసపోవద్దన్నారు. తాండూరు నియోజకవర్గం లోని బషీరాబాద్ మండలం బాద్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గ్రామ ఉపసర్పంచ్ మల్లేష్ ఆధ్వర్యంలో తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎన్నో ఏండ్ల నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్న సరైన గుర్తింపు లేదని అన్నారు. రోహిత్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్‌లోకి వచ్చినట్టుగా ప్రకటించారు. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో మరోసారి గెలిపించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీను, వడ్డే నర్సిములు, శ్రీనివాస్ గౌడ్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.





'బీఆర్ఎస్ పాలనను తరిమికొట్టండి'

నవతెలంగాణ-చేవెళ్ల

అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేస్తే కష్టాలు తప్పవని చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారు శైలజ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండల పరిధిలోని చేవెళ్ల మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి జాజుగుట్ట, రావులపల్లి ముడి మ్యాల్ గ్రామంలోని పలు కాలనీలలో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామేన భీమ్ భారత్‌ను గెలిపించాలని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు



వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్ దవల్ గారి గోపాల్ రెడ్డి, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగి యాదయ్య, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం'



నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. శనివారం చేవెళ్లలోని కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ టికెట్ ఆశించి బంగపడ్డ నాయకుడు సున్నపు వసంతం తిరిగి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. శనివారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. చేవెళ్ల కాంగ్రెస్ టికెట్ నాకు రావడానికి కలిసికట్టుగా స్థానికులమైన వసంతం, షాబాద్ ధర్శన్ కృషి చేశామని వ్యక్తం చేశారు. అంతే కాకుండా వసంతం పార్టీకి పనిచేయడం చాలా సంతోషాన్ని చేకూరుస్తుందని వారు తెలిపారు. అదేవిధంగా చేవెళ్ల కాంగ్రెస్ నాయకత్వంలో కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు.

భవిష్యత్తు కోసం పార్టీలో కొనసాగుతా

చేవెళ్ల టికెట్ రేసులో ఉన్నా భీంభరత్‌కు టికెట్ కేటాయించిన అనంతరం కొంత అసంతృప్తికి గురయ్యానని, పార్టీ మారాలని, ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని, నా శ్రేయోభిలాషులు ఎంత ఒత్తిడి తెచ్చిన నేను ఆ పనిచేయలేదని నా భవిష్యత్తు కోసం, పార్టీ భవిష్యత్తు అలాంటి నిర్ణయం తీసుకోలేదని వారు వెల్లడించారు. ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన అనంతరం రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలిచి పార్టీ గెలచే విధంగా పనిచేయాలని, సూచించారని వారు తెలిపారు. అంతే కాకుండా పార్టీ గెలిచిన అనంతరం తగిన గుర్తుంపు ఉంటుందని వారు ధీమా ఇచ్చారని అన్నారు. అంతే కాకుండా భీంభరత్ వద్ద నుంచి నేను డబ్బుల కోసం నామినేషన్ వేశానని కొందరు అనుకుంటున్నారని, అది పచ్చి అబద్ధమని తెలిపారు. వారు నిఖార్సైన కాంగ్రెస్ కార్యకర్తనని వారు వెల్లడించారు. కార్యక్రమంలో చేవెళ్ల సమన్వయ కమిటీ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు వీరేంధర్‌రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడ్డి బండారి ఆగిరెడ్డి, పీసీసీ సెక్రటరీ సురేంధర్‌రెడ్డి, చేవెళ్ల పీసీఏఎస్ చైర్మన్ దేవరి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు నార్సింగిలో సదర్ ఉత్సవాలు

నవతెలంగాణ-గండిపేట్



దీపావళి పండుగను పురస్క రించుకొని నేడు నార్సింగిలో సదరు ఉత్సవాలను నిర్వహిం చేందుకు ఏర్పాటు చేస్తున్నట్టు వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్ సమక్షంలో సదరు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున దున్నపోతులను నార్సింగి తరలించారు. సదరు ఉత్సవాలను యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసేందుకు ఉత్సవాల సంఘం తరఫున యాదవ కులస్తులు తెలిపారు.

ఖానాపూర్‌లో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-గండిపేట్



ఖానాపూర్ గ్రామంలో కౌన్సిలర్ గున్నాల అమరేందర్‌రెడ్డి కాంగ్రెస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పెద్దపులి కృష్ణ మాజీ సర్పంచి ఎం గంగయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. శనివారం గ్రామంలో కాంగ్రెస్ తరపున ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను చిత్తుగా ఓడించాలని కోరారు. ప్రజలందరూ కాంగ్రెస్‌ను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్, ఉపేందర్, యాదయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ద్వారానే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

- జైపాల్ యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్



బీఆర్ఎస్‌తోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పొనుగోటి అర్జున్‌రావు, నేనావత్ పత్య నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని శంకర్‌కొండ, సామాయిపల్లి, దయ్యాల బోడు, కేశ్యా తాండా, చప్ల తాండాల్లో శనివారం వైస్ ఎంపీపీ జక్కు అనంత్‌రెడ్డి, రాంనుంతల సర్పంచ్ వడ్త్యావత్ సోనా శ్రీను నాయక్, ఎంపీటీసీ దోనాదుల కుమార్ తదితరులుతో కలిసి వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా నిలవాలని అందుకోసం బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను మరోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లను వేడుకున్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పరమేష్, లక్ష్మణ్ నాయక్, వెంకటయ్య, ఉపసర్పంచ్ ప్రశాంత్, చెంచు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహ రెడ్డి అన్నారు.

'కాంగ్రెస్ జెండా మైనార్టీలకు అండ'

నవతెలంగాణ-ఆమనగల్

కాంగ్రెస్ జెండా మైనార్టీలకు అండ అని సీడబ్ల్యూసీ సభ్యులు డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎం.పీ సయ్యద్ నాసిర్ హుసేన్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా శనివారం ఆమనగల్ పట్టణంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో జరిగిన మైనార్టీ నాయకుల ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. నాటి నుంచి కాంగ్రెస్ ముస్లిం మైనార్టీలకు అండగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. అందులో భాగంగా ఇటీవల మైనార్టీ డిక్లరేషన్ ప్రకటించినట్టు వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందులో పొందుపరిచిన అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కడ్తాల్ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, మైనార్టీ నాయకులు మహమ్మద్ గౌస్ మైనొద్దీన్, మహమ్మద్ ఖాదర్ ఖాద్రీ, ఎం.ఏ ఖలీల్, మహమ్మద్ షర్ఫుద్దీన్ ఖురేషి, మహమ్మద్ జహంగీర్, మహబూబ్ అలీ, ఖాదర్, రహీం, కరీం, రఫీఖ్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణ నాయక్, నాజర్, వస్పుల శ్రీకాంత్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

నవతెలంగాణ-ఆమనగల్

స్వాతంత్ర్య సమర యోధులు, భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు శనివారం ఆమనగల్ పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడబ్ల్యూసీ సభ్యులు డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి, ఎం.పీ సయ్యద్ నాసిర్ హుసేన్, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ తదితరులు హాజరై మాట్లాడారు. గొప్ప విద్యావేత్త మౌలానా అబుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకుని విద్యా విధానంలో మార్పుల కోసం కృషి చేసి నవ్య భారతాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గౌస్ మైనొద్దీన్, ఖాదర్ ఖాద్రీ, ఖలీల్, షర్ఫుద్దీన్ ఖురేషి, జహంగీర్, మహబూబ్ అలీ, ఖాదర్, రహీం, కరీం, రఫీఖ్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణ నాయక్, నాజర్, వస్పుల శ్రీకాంత్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ బొల్లు మహేందర్

నవతెలంగాణ-ఆమనగల్



ఆమనగల్ పట్టణానికి చెందిన డాక్టర్ బొల్లు మహేందర్ బీసీ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీసీల హక్కులకై, రాజ్యాంగబద్ధంగా రావాల్సిన వాటాలకై, 60 శాతం ఉన్న బీసీలకు రాజకీయ రిజర్వేషన్, పార్లమెంటులో బీసీ బిల్లు, కేంద్రంలో రెండు లక్షలకోట్ల బడ్జెట్ బీసీలకు కేటాయించేవరకు రాజీలేని పోరాటం చేస్తానని అన్నారు. బీసీల హక్కులపరిరక్షణ, సంక్షేమం కోసం బీసీలు అందరు ఐక్యంగా ఉండాలని ఆయన సూచించారు. కాన్షిరాం, ఆర్ కృష్ణయ్య ఆశయాల మేరకు చట్టసభల్లో బీసీలకు ఏ పార్టీ మద్దతిస్తుందో ఆ పార్టీలకు లేదా బీసీ నాయకులను ఎన్నుకొని రాజ్యాధికారమం సాధించడం ద్వారానే అన్ని సమస్యలకు పరిష్కారం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.

మల్లాపూర్‌లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

- ప్రజల్లోకి ఆరు గ్యారెంటీలు
- సర్పంచ్ చిర్ర సాయిలు

నవతెలంగాణ-కొత్తూరు

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు విజయాన్ని అందిస్తాయని మల్లాపూర్ సర్పంచ్ చిర్ర సాయిలు అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ఆయన ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాల శివారెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బల్వంత్ రెడ్డి, వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు దయాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కిషోర్ గౌడ్, కృష్ణ, వెంకటరెడ్డి, నరేందర్ రెడ్డి, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం



- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి
- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్
- ఎమ్మెల్యే ఆనంద్‌పై మహిళలు పూల వర్షం

నవతెలంగాణ-మర్పల్లి

తెలంగాణలో అభివృద్ధి సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం మర్పల్లి మండలంలోని నర్సాపూర్ చిన్న తాండ,పెద్ద తాండ, తుమ్మలపల్లి, దార్గులపల్లి, బిల్కల్, మల్లికార్జున గిరి గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే వికారాబాద్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి సాధించాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేసి అభివృద్ధికి సహకరిస్తున్నట్టు తెలిపారు. 24 గంటల నిరంతర విద్యుత్, రైతు భీమా, రైతుబంధు, మిషన్ భగీరథ, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అందించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలతో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ప్రజల ముందుకు వస్తున్నారని 70 ఏళ్ల అధికారంలో కొత్త పథకాలను ఎందుకు ప్రవేశ పెట్టలేదని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి చేసే బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మళ్లీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వెంటనే భూ సమస్యలను పరిష్కరిస్తామని, ప్రభుత్వం మళ్లీ కొత్త పథకాలను ప్రకటిస్తుందని తెలిపారు. ఇప్పుడు ప్రకటిస్తున్న పథకాలను అమలు చేస్తామని తెలిపారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేశామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ గుప్తా, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ మధుకర్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు నాయబ్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మల్లేశం, తుమ్మలపల్లి సర్పంచ్ హంసమ్మ మచ్చేందర్, దార్గుల పల్లి సర్పంచ్ విజయకుమార్, బిల్కల్ సర్పంచ్ శ్రీనివాస్, మల్లికార్జున గిరి సర్పంచ్ లక్ష్మయ్య ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల నాయకులు రాచన్న, గోపాల్ రెడ్డి, అశోక్, డైరెక్టర్లు యాదయ్య, గౌస్, పట్టణ అధ్యక్షుడు గఫార్, యాదవ రెడ్డి, కర్నే రాజు, రాజిరెడ్డి, జయరాజ్, తదితరులు పాల్గొన్నారు





మణికొండలో బీఆర్ఎస్‌కు భారీ షాక్



నవతెలంగాణ-గండిపేట్

మణికొండ మున్సిపాలిటీలోని బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. శనివారం మణికొండ మున్సిపాలిటీలోని బీఆర్ఎస్ నాయకులు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్‌రెడ్డి సమక్షంలో మణికొండ మాజీ అధ్యక్షులు సాయిరెడ్డి మాజీ సర్పంచులు యాలాల నరేష్, జహింద్రరావు, మణికొండ కౌన్సిలర్ లావణ్య నరేష్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీలోని బీఆర్ఎస్ పార్టీని ఖాళీ చేస్తామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







నాన్న కోసం కూతురు..మామ కోసం కోడలు

- బొట్టుపెట్టి, ఓటర్లను కలుస్తున్న మౌనిక, శీతల
- మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

నామినేషన్ల పర్వం ముగిసింది. ఇక ఎన్నికల రణరంగం ప్రారంభం అయ్యింది. కుటుంబ సమేతంగా ప్రచారం సాగుతోంది. తండ్రి కోసం కూతురు, మామ కోసం కోడలు ప్రచారాన్ని చేపట్టారు. ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ, చేర్లపటేల్ గూడలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి కూతురు శీతల, కోడలు మౌనిక ప్రశాంత్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదిబట్లలో ప్రచారం నిర్వహించారు. కోడలు బొట్టు పెట్టి ఓట్లు అడుగుతుండగా, కూతురు హెూటల్‌లో వడలు కాలుస్తూ ఓటర్లను అభ్యర్థించారు.

నేడు దీపావళి..!

- విరజిమ్మే వెలుగులతో కళకళలాడనున్న గృహాలు
- ధనలక్ష్మి పూజలు, నోములు, వ్రతాలు
- చీకట్లు తొలిగించేలా..వెలుగులు జిమ్మేలా..ప్రజాప్రతినిధులు ఉండాలి





నవతెలంగాణ-దోమ

దీపావళి అంటి దీపల వరుసని అర్థం. ఇది ఆశ్వయుజ బహుళ అమావాస్య నాడు వస్తుంది. త్రయోదశి నాడు ఆరంభమై నరక చతుర్దశి, దీపావళి పేరుతో 3 రోజులు జరుపుకుంటారు. త్రయోదశి నాడు బంగారం ఓం దీపావళి వేడుకలను ప్రారంభిస్తారు. చతుర్దశి వారు మంగళ హారతులు, దీపావళి నాడు ధనలక్ష్మి పూజలు చేస్తారు. వ్యాపార గృహ సముదాయాల్లో, పూజల అనంతరం టపాసులు కాలుస్తారు. దీపావళికి లక్ష్మి, సహజులు, దాన ధర్మానులు చేయటం వల్ల స్థిర ధన ప్రాప్తి, ఆపమృత్యు బాధ ఉండవని సంధ పురాణం చెబుతుంది. ఈ సారి చతుర్దశి ఆదివా రం ఉదయత్పు ర్యం వరకు ఉంటుంది. అనంతరం స్వాతి నక్షత్రం కూడిన అమావాస్య మధ్యాహ్నం వస్తుండ టంతో సాయంత్రం నుంచి దీపావళి పూజలు జరుపు కోవచ్చు. సోమవారం నుంచి కార్తీకమాసం ప్రారం భం కానుంది.

'మార్కెట్లో సందడి'

దీపావళికి సందర్భంగా మండల కేంద్రంలో వివిధ రకాల ప్రమిదలు, అలంకరణ కోసం వివిధ రకాల బొమ్మల అమ్మకాలు జోరందుకున్నాయి. పలు రకాల ఆకృతిలో ఉన్న ప్రమిదలు ఆకట్టు కుంటున్నాయి. వివిధ సైజుల్లో పత్తుల నువ్వుల నూనె వంటివి అమ్ముతున్నారు.

'ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి'

మతమేదైనా మనం జరుపుకునే ప్రతి పండుగకూ ఓ పురాణ గాథ. శాస్త్రీయ దృక్పథం ఉంది. అన్ని పండుగల్లాగే దీపావళికి ఓ ప్రత్యేకత ఉంది. చెడుపై మంచి సాధించిన విజయోత్సవమే దీపావళి. అయితే ప్రతి ఏటా జరుపుకునే దివాళీకి ఎన్నికల ముంగిట జరుపుకునే దీపావళికి కొంత తేడా ఉంటుంది కదా చీకట్లను పారదోలి వెలుగులు తెచ్చే పండుగ, విజయనికి ప్రతీకగా జరుపుకునే దీపావళికి పక్షం రోజుల్లో ఎన్నికల పండుగుండటంతో బరిలో నిలిచిన అభ్యర్థులు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా...దివ్వి దివ్వి దీపావళి టపాసుల లక్షణాలు ఉండాలని మండల ప్రజానీకం కోరుకుంటున్నారు.

ఎమ్మెల్యే సతీమణి జోరుగా ఇంటింటా ప్రచారం





- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

తాండూరు అభివృద్ధి చేసింది ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి అన్నారు. శనివారం తాండూర్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని జో రుగా నిర్వహించారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి, పైలెట్ విజయం కోసం మున్సిపల్ వైస్ చైర్మన్ దీపా నర్సింలు, మార్కెట్ కమిటీ చైర్మన్ వీణా శ్రీనివాస్ చారి, ప్రజా ప్రతినిలుతో కలిసి ఇంటింటికి తిరుగుతూ.. ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి ఓటు వేయాలన్నారు. వార్డులోని ప్రతి ఇంటికి తిరుగుతూ.... రోహిత్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సంగీతా ఠాకుర్, సుమిత్‌గౌడ్ వార్డ్ ఇన్‌చార్జిలు సాగర్ గౌడ్, బబ్లూ, ఇంతియాజ్ నాయకులు అనిత, నయ్యర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కిష్టపురం రామరాజు



నవతెలంగాణ-మర్పల్లి

పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కిష్టాపురం రామరాజు చివరి రోజు నామినేషన్ దాఖలు చేశారు. మర్పల్లి మండలంలోని కొతపురం గ్రామానికి చెందిన కిష్టపురం రాజు పెద్ద కుమారుడు రామరాజు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా బీఫామ్ ఇవ్వడంతో ఆయన వికారాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. కార్యక్రమంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు పాల్గొన్నారు.

తాండూరులో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం



- తాండూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పటేల్ ఉమాశంకర్
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-తాండూర్ రూరల్

తాండూరులో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని తాండూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పటేల్ ఉమాశంకర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నరేందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ సముద్రం లాంటిదని పార్టీకి సభ్యత్వం రాష్ట్రంలో 60 లక్షల మంది ఉన్నారన్నారు. పదవులు అనుభవించి పార్టీ మారినా వ్యక్తులు ఆలోచన చేసుకోవాలని వారు అన్నారు. శనివారం భవాని ఫంక్షన్ హాల్లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. తాండూరు అభివృద్ధి కోసం రోహిత్ రెడ్డి 3ఏండ్లల్లోనే రూ.16 వందల కోట్ల 84 లక్షలు తీసుకోవచ్చారన్నారు. తాండూర్‌లో గులాబీ జెండా ఎగరవేస్తామన్నారు. కార్యక్రమంలో రైతుబంధు మండల కోఆర్డినేటర్ రామలింగారెడ్డి, కో ఆప్షన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శంషాద్దీన్, తాండూర్ మండల మైనార్టీ అధ్యక్షులు, హసన్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాకేష్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, గౌతపూర్ సర్పంచ్, రాజప్పగౌడ్, చెంగోల్ మాజీ ఎంపీటీసీ వెంకటేశం, మాజీ వైస్ ఎంపీపీ శేఖర్, పటేల్ వీరేందర్ రెడ్డి, సర్పంచులు, మదన్ మోహన్, నాగప్ప, ఉపసర్పంచ్ హేమంత్ కుమార్, ఎంపీటీసీ వసంత్ మండల యూత్ పార్టీ అధ్యక్షులు రాజుగౌడ్ తదితరులున్నారు.

ఏబీవీపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు నవీన్ కుమార్ బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-ధారూరు

మండల కేంద్రానికి చెందినఏబీవీపీ జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్ వికారాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈయనతో పాటు అనిల్ కుమార్, రాహుల్, కళ్యాణ్ భాను ప్రసాద్, ప్రశాంత్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.



అందరి చూపు కాంగ్రెస్ వైపే





- డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి

నవతెలంగాణ-కుల్కచర్ల

అందరి చూపు కాంగ్రెస్ వైపు ఉందని పరిగి నియోజకవర్గంలో డాక్టర్ రామ్మోహన్ రెడ్డి గెలుపు ఖాయమని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి మండలాధ్యక్షులు ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కుమ్మరి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండలం ముజాహిద్‌పూర్‌లో కాంగ్రెస్ గెలుపునకు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ..గ్రామ గ్రామానా ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య, సర్పంచ్ లక్ష్మీ ఆనంద్, ఉపస ర్పంచ్ చంద్ర భూపాల్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు రాంలాల్, అంతారం సర్పంచ్ కృష్ణయ్య, గ్రామాధ్యక్షుడు సర్ఫుద్దిన్, యూత్ అధ్యక్షులు సోమలింగం, సోషల్ మీడియా కన్వీనర్ భాస్కర్, వెంకట్, కృష్ణ, గోవర్ధన్ తదితరులున్నారు.

'తండ్రి గెలుపు కోసం తనయుడి ప్రచారం'



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని బడేంపల్లి, గంజిపల్లి, దోమ గ్రామాల్లో ఎన్నికలో ప్రచారంలో భాగంగా ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డికీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మహేష్ రెడ్డి తనయుడు వర్షిత్ రెడ్డి కోరారు. కేసీఆర్ హయాంలోనే అన్ని వర్గాలకూ సంక్షేమ ఫలాలు, పథకాలు అందిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పరిగి గడ్డపై గులాబీ జెండా ఎగుర వేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మనిషి ప్రసాద్ కుమార్

- ఎస్సీ సెల్ వికారాబాద్ ప్రెసిడెంట్ యాదగిరి



నవతెలంగాణ-దరూర్

వికారాబాద్ నియోజకవర్గ ప్రజల మనిషి ప్రసాద్ కుమార్ అని వికారాబాద్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించి తీరుతామన్నారు. వికారాబాద్ నియోజకవర్గం ప్రజల మద్దతు పార్టీ అభ్యర్థి ప్రసాద్ కుమార్‌కే ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారితో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రసాద్ కుమార్ సన్మానించి పార్టీ గెలుపుగా కృషి చేయాలని కోరారు

నియోజకవర్గ ప్రజల మద్దతు ఆనంద్‌కే

- మండల ప్రధాన కార్యదర్శి రాజగుప్త



నవతెలంగాణ-ధారూరు

వికారాబాద్ నియోజకవర్గ ప్రజల మద్దతు ఆనంద్‌కే అని మండల ప్రధాన కార్యదర్శి రాజగుప్త అన్నారు. ఆయన మాట్లాడుతూ.. వికారాబాద్ నియోజకవర్గం ప్రజల మద్దతు పార్టీ అభ్యర్థి మెతుకు ఆనంద్‌కే ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

అక్రమ డబ్బు, మద్యం, సరఫరాకు తావివ్వద్దు



- చెక్ పోస్టులో నిరంతరం డేగ కన్ను ఉంచాలి
- పట్టు పడితే చర్యలు తప్పవు
- వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర

నవతెలంగాణ-తాండూరురూరల్

కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్టల వద్ద నిరంతరం డేగ కన్ను ఉంచాలని వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌చంద్ర అన్నారు. శనివారం తనిఖీల్లో భాగంగా తాండూరు మండలం కొత్తలాపూర్ చెక్‌పోస్ట్ వద్దకు వెళ్లి అక్కడున్న సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈఆయన మాట్లాడుతూ.. అక్రమ మద్యం, డబ్బు, సరఫరాకు తావు ఇవ్వొద్దన్నారు. మరో 20 రోజులపాటు చెక్ పోస్టల వద్ద డేగ కన్ను ఉండేలా తనిఖీలు చేయాలన్నారు. సరిహద్దు ప్రాంతాలదృశ్య అంతర్ రాష్ట్రం నుండి వచ్చే వాహనాలకు ప్రత్యేకంగా తనిఖీలు చేయాలన్నారు. మద్యం ఇతర మత్తు పదార్థాలు ఏమైనా పట్టుపడితే చర్యలు తీసుకుంటామన్నారు. తెలంగాణ, కర్ణాటక పోలీసులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల నియమ నివాళి ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ అనంతయ్య, ఎస్ఐ రాములు, కానిస్టేబుల్, భీమయ్య కాజా మియా, కృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను గెలిపించాలి



- ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని బీఆర్ఎస్ పథకాలు ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్‌ను గెలిపిస్తామని ఎంపీపీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేసి బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. గ్రామం లో కళాకారుల బృందంతో ర్యాలీ నిర్వహించి ఆటపాటలతో మన కేసీఆర్ చేసిన అభివృద్ధి పథకాలు, బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే చేసే పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సభ్యుడు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు కటికల యాదగిరి, మాజీ సర్పంచి యాదయ్య, మాజీ ఎంపీటీసీ కటికల యాదయ్య, శ్రీలక్ష్మీ వెంకటేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ రాఘవేందర్ గౌడ్, మాజీ ఆలయ చైర్మన్ శ్రీశైలం యాదవ్, వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు, యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు జానయ్య, నరసింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, యువకులున్నారు.

అల్మారా గుర్తుకు ఓటేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- టీసీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కొంతము మాధవరెడ్డి

నవతెలంగాణ-మంచాల



అల్మారా గుర్తుకు ఓటు వేసి అత్య ధిక మెజార్టీతో తనను గెలిపించాలని తెలంగాణ కమ్యునిస్టు పార్టీ ఆఫ్ ఇండి యా ఎమ్మెల్యే అభ్యర్థి కొంతము మాధవరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో టీసీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కోంతము మాధవ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలపాన్నారు. ప్రభుత్వాలపై పోరాటం చేసే వారికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కర్నాటి శేఖర్, లింగారెడ్డి, జంగయ్య, నారాయణ, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం





- ఎన్నడూ లేని విధంగా తాండూర్ అభివృద్ధి
- అవకాశం ఇవ్వండి మరింత అభివృద్ధి చేస్తా
- తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-కోట్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం అని తాండూర్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శనివారం కోట్‌పల్లి మండల కేంద్రంతో పాటు లింగంపల్లి, బుగ్గపూర్, అన్నసాగర్, ఒగ్లపూర్, ఇంధోల్, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని మరోసారి గుర్తు చేశారు. తాండూరు నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి వేల కోట్ల రూపాయలతో తాండూర్ రూపురేఖలు మార్చాన ని తెలియజేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి జరిగిందని మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలియజేశారు. నాకు అవకాశం ఇచ్చి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే ఐదు సంవత్సరాలు మీకు అందుబాటులో ఉండి గ్రామాల రూపు రేఖలు మారుస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శోభ రాణి రాములు, చంద్రకళ పెంటారెడ్డి, లక్ష్మి వెంకటయ్య, రాధాకృష్ణ, రాం చందర్, వివిధ గ్రామాల నాయకులు పతంగి పాండు, ఉప్పరి మహేందర్, మహేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పైలెట్ విజయాన్ని ఎవరూ ఆపలేరు

- చొక్కా చెప్పులు లేకుండా పాదయాత్ర
- బషర్ మియా తాండ సర్పంచ్ మిత్రు నాయక్

నవతెలంగాణ-యాలాల



తాండూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి విజయాన్ని ఎవరూ ఆపలేరని బషీర్ మియా తండా సర్పంచ్ వర్యా మిత్రు నాయక్ అన్నారు. శనివారం యాలాల మండల పరిధిలోని రసూల్ పుర హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అఖండ విజయాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... ఎమ్మెల్యే భారీ మెజార్టీ సాధించి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసే వరకు చొక్కా, చెప్పులు, ధరించకుండా వివిధ దేవాలయాలకు పాదయాత్ర చేస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తానన్నారు. తన మొక్కును భగవంతుడు తప్పకుండా ఆలకిస్తాడన్నారు. హ్యా ట్రిక్ సీఎంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి రాష్ట్రంలో చక్రం తిప్పనున్నారన్నారు. తాండూరు నియోజకవర్గ అభివృద్ధిలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 50 లక్షల నిధులతో పాటు మరిన్ని అదనపు నిధులను తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు.

ఎమ్మెల్యే ప్రోద్బలంతోనే బీఆర్ఎస్ నాయకులు దాడులు

- గొడవలతో మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపును ఎవ్వరూ ఆపలేరు
- నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం
- కాంగ్రెస్ నాయకులు జెనిగ వెంకటేష్

నవతెలంగాణ-మంచాల

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రోద్బలంతోనే బీఆర్ఎస్ గుండాలు, కాంగ్రెస్ నాయకులపై దాడులకు పాల్పడ్డారని కాంగ్రెస్ నాయకులు జెనిగ వెంకటేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుధవారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా శాంతియుతంగా నామినేషన్ వేయడానికి వెళ్లుతున్న కాంగ్రెస్ కార్యకర్తలపై బీఆర్ఎస్ గుండాలు చేసిన దాడిన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నియోజక వర్గ ప్రజల నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డికి వస్తున్న జనాదరణ చూసి, ఓటమి భయంతోనే ఎమ్మెల్యే అనుచరులతో దాడులు చేయించారని అన్నారు. అయినా తాము తగిలిన గాయాలను కూడా లెక్క చేయకుండా ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.



'పలు గ్రామాల్లో పారామిటిరీ కవాతు'

నవతెలంగాణ-మంచాల

మంచాల మండల పరిధిలోని నోముల, లింగంపల్లి, తాళ్ళపల్లిగూడ, చిత్తాపూర్, మంచాల గ్రామాల్లో పారా మిలటిరీ బలగాలతో కవాతు నిర్వహించినట్టు మంచాల సీఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రజలకు భరోసా కల్పించడం కోసం కవాతు నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జే.రవి నాయక్, ఎ.లాలయ్య, ఏఎస్ఐ సతీష్, పారా మిలటరీ బలగాలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.





'కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్‌ను గెలిపించాలి'



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్‌ను గెలిపించాలని ఆయన కూతురు హరిక కోరారు. శనివారం కొండాపూర్‌లోని 8వ పోలీస్ బెటాలియ న్‌లో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఆమె ప్రచారం నిర్వహించారు. 30వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలి పించాలని కోరారు.

గొడవలు సృష్టించిన మల్‌రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారు

- నియోజకవర్గ ప్రజలందరూ మంచిరెడ్డి వైపే..
- బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్తా



నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నం నియోజక ప్రజల ఆశీర్వాదంతో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మరో సారి అసెంబ్లీకి వెళ్లడం ఖాయమని బీఆర్ ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షు లు వనపర్తి బద్రీనాథ్ గుప్తా అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గురువారం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నామినేషన్ వేసిన రోజున కాంగ్రెస్ గుండాలు బీఆర్ ఎస్ కార్యకర్తలపై రాళ్లతో దాడి చేయడం దుర్మార్గమన్నారు. గత 15 ఏం డ్లగా నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తూ నియోజకవర్గంలో ఎలాంటి గొడవలకు తావు లేకుండా శాంతి యుత వాతావరణంలో ఉన్న ఇబ్రహీంపట్నంలో గొడ వలు సృష్టించడం ఏమిటని ప్రశ్నించారు. గొడవలకు పుట్టినిల్లు మల్‌రెడ్డి రంగారెడ్డి అని మరోసారి రుజువు అయిందని ,ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం మంచిరెడ్డి కిషన్‌రెడ్డికే ఉంటుందని, మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

'రాజ్యాంగాన్ని అవమానిస్తున్న నరేంద్ర మోడీకి గుణపాఠం తప్పదు

- మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాజ్యాంగాన్ని అవమానిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి త్వరలో జరగబోయే ఎన్నికల్లో గుణ పాఠం తప్పదని తప్పదని మాల మహా నాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ హెచ్చ రించారు.శనివారం మాలమహా నాడు రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు మం ద కృష్ణమాదిగ నిర్వహిస్తున్న వర్గీకరణ సభకు నిరసనగా పబ్బతి శ్రీకృష్ణ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ చెల్లదని, అది రా జ్యాంగ స్ఫూర్తికి దళితుల ఐక్యతకు తీవ్రంగా నష్టం చేస్తుందని 2004వ సంవత్సరంలో భారత అత్యున్నత న్యాయ వ్యవస్థ తీర్పునిస్తే దాన్ని కాదని, భారత ప్రభుత్వ సామా జిక న్యాయశాఖ మంత్రులు, సహాయ కేంద్ర మంత్రులు వర్గీకరణ జరగదని, నిండు పార్ల మెంట్ సమా వేశాలలో ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఎంపీలు అడిన ప్రశ్నలకు వివ రణ ఇచ్చిన తర్వాత కేవలం ఎన్నికల ప్రక్రియలో భాగంగా తెలంగాణలో మాల,మాదిగల మధ్య మణిపూర్‌లోని కుకీ, మయితేయి తెగల మధ్య జరి గిన హింసను, మారణహోమాన్ని రగిలిం చుట కోసం ప్రధాని మోడీ, మం ద కృష్ణమాదిగ వర్గీకరణ సభ పేరుతో నాటకాలు ఆడుతు న్నారని ఆరోపిం చారు. మోడీ ప్రధానిగా ఉండి వేలాది కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను గుజ రాత్ వ్యాపారులకు అమ్మేసిన ఆయన ఎస్సీ లకు ఎక్కడ ఏ ప్రభుత్వ సం స్థలలో రిజర్వేషన్లు ఇస్తారో తెలంగాణ ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. కేవలం డబ్బులు, పద వుల కోసం మాదిగల ఓట్ల కోసం బీజేపీ మాది గలను తీవ్రంగా మోసం చేస్తుందని ఆరోపిం చారు. మాదిగలు మో సపోవద్దని, ఆదే విధంగా బీజేపీలోని మాలలు బయ టకు రావాలని, తెలం గాణలోనే కాదు మొత్తం దేశంలో బీజేపీని ఓడించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయ కులు సంకి ప్రసాద్, అవుట శ్రీనివాస్, వికా రాబాద్ జిల్లా అధ్యక్షులు బి.దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



కార్మిక వర్గం బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి

- చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని వి ధంగా తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గానికి భారీగా జీతాలు పెంచి, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి, ఈఎస్ ఐ, పీఎఫ్, సౌకర్యం కల్పించి అండగా నిలిచారని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. వికారాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్‌టీయూ జిల్లా కమిటీ ముద్రించిన కరపత్రాన్ని ఎంపీ ఆవిష్కరించారు. ఆనంద్ గెలుపు కోసం కృషి చేస్తున్న బీఆర్‌టీయూ నాయకులను ఎంపీ అభినందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధం గా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా కాంట్రాక్ట్, అండ్ ఔట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్, కంటెజెన్సీ కార్మికులందరి కీ ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే పీఆర్‌సీ పెరగడం సంతోషకరం అన్నారు. అనేక రంగాల కార్మికులకు ఇ న్సూరెన్స్ సౌకర్యం కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభు త్వానికే దక్కుతుందన్నారు. అన్నిరంగాల కార్మికులు బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు టైగర్ కృష్ణయ్య, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి బాల్‌రాజ్ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షు లు రామ్‌రెడ్డి, జీప్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు భాభ్యా నాయక్, పట్టణ కౌన్సిలర్స్ గోపాల్, రాజ మల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

'మంచిరెడ్డిని గెలిపించండి'



నవతెలంగాణ-తుర్కయంజాల్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయ కుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ 21వ వార్డు పరిధిలోని గంగిరెడ్డి కాలనీ, సూర్యసాయినగర్ కాలనీ, జనచైతన్యకాలనీ, శ్రీశ్రీనగర్ కాలనీ, శ్రీరాంనగర్ కాల నీలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శ్రీరాంనగర్ కాలనీలోని రామాలయం లో ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత కిషన్‌రెడ్డి అని కొనియాడారు. కిషన్‌రెడ్డి చొరవతోనే తుర్కయంజాల్ మున్సిపాలిటీగా మారింద ని, అప్పటి నుంచే ఈ ప్రాంతం అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. ఇక్కడికి ఐటీ కంపెనీలు తెచ్చిన ఘనత కిషన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. త్వరలోనే ఎలి మినేడులో ఫాక్స్‌కాన్ కంపెనీ ఏర్పాటు కాబోతోంద న్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే దొంగకు తాళం ఇచ్చినట్టేనని, తోపుడు బండ్ల దగ్గర కూడా వసూళ్లకు పాల్పడతారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మాజీ సర్పంచ్ చెవుల దశరథ, సీని యర్ నాయకులు చెవుల నరేందర్, కొంతం యాదిరెడ్డి, జొన్నాడ వెంకటరెడ్డి, మేతరి శంకర్, జొన్నాడ రాంరెడ్డి, శ్రవణ్‌రెడ్డి, కొత్తకుర్మ శ్రీశైలం, రాగిపని చందు, ఎరువ రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సదర్ ఉత్సవాలు

- ప్రత్యేక ఆకర్షణగా బాహుబలి
- ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



నవతెలంగాణ తలకొండపల్లి

యాదవ సోదరుల ఆధ్వర్యంలో జరిగిన సదర్ ఉత్సవాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. తలకొండ పల్లి మండల పరిధిలోని శనివారం చుక్కపూర్ గ్రామంలో సదర్ ఉత్సవాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుర్క జైపాల్ యాదవ్ హాజరయ్యారు. డప్పు చప్పుళ్ల, యువత నృత్యాల మధ్య నడుమ అందంగా ముస్తాబు చేసిన దున్నరాజుల విన్యాసాలు ప్రత్యేక ఆర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఏమ్మొ ండ్లి పాండు రంగారెడ్డి. గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు శేఖర్ యాదవ్, గ్రామ సర్పంచ్ కిష్టమ్మ యాదయ్య, యాదవ సంఘం నాయకు లు శ్రీశైలంయాదవ్, విష్ణు వర్ధన్ యాదవ్, శేఖర్ యాదవ్, మల్లయ్య యాదవ్, దశరథ్ యాదవ్, ప్రకాష్ యాదవ్, రాజు యాదవ్, కొండల్, వీరేశ్ యాదవ్, శ్రీకాంత్‌యాదవ్, యాదయ్య యాదవ్, చెన్నయ్య యాదవ్, నాయకులు దశరథ్‌నాయక్, శేఖర్ రెడ్డి, ఆనంద్, ఈశ్వర్ నాయక్, శ్రీధర్ రెడ్డి, శ్రీశైలం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.







ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

- కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శనివారం కొండాపూర్‌లోని పార్టీ సీని యర్ నాయకులు రఘునాథ్ యాదవ్ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల ను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రఘునాథ్‌యాదవ్ పెద్ద మనసుతో కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయం అన్నారు. తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఏఐసీసీ అధి కార ప్రతినిధి శ్యామ మహమ్మద్ మాట్లాడుతూ తెలంగా ణ ఇచ్చిన సోనియాగాంధీకి కానుకగా తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. రఘునాథ్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపునకు శ్యాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ నర్సింగ్ రావు, కొడిచర్ల టి. కృష్ణ, భానుప్రసాద్, మహిపా ల్ యాదవ్, నర్సింహా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

